https://www.sreechakranews.com




# శ్రీచక్ర



SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 |సంచిక 319 |కర్నూలు|మంగళవారం 02 ఏప్రిల్ 2024 | పేజీలు 8 | వెల రూ.5.00

Published From Kurnool | Vijayawada | Ananthapuram | Kadapa | Chittor | Nellure | Prakasham | East Godavali | West Godavari | Hyderabad


## ప్రధాని మోదీ చేస్తున్నది దేశానికి మంచిది కాదు

అరవింద్ కేజ్రీవాల్



2లో

## నేను పక్కా లోకల్ మనిషిని

ఇక్కడే పుట్టాను. క్కడే పెరిగాను

నటుడు బాబూమోహన్ వెల్లడి



2లో

## వలంటీర్ల సంచలన నిర్ణయం



- మచిలీపట్నంలో 12వందల మంది రాజీనామా
- ఇసి నిబంధనలకు తోడు..రాజకీయ విమర్శలపై ఆగ్రహం
- వైకాపా తరఫున ప్రచారం చేస్తారని సమాచారం

మచిలీపట్నం,ఏప్రిల్1 (శ్రీచక్ర)

కృష్ణాజిల్లా మచిలీపట్నంలో మహిళా వాలంటీర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ పోస్టులకు వారు రాజీనామా చేశారు. నియొజకవర్గంలో సంక్షేమపథకాలను లబ్దిదారులకు అందజేస్తున్న 1200 మంది వాలంటీర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే వీరంతా వైసిపికి అనుకూలంగా ప్రచారం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. 50 నెలలుగా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను నిస్వార్ధంగా అందిస్తున్నామని రాజీనామా లేఖలో తెలిపారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా తమ విధులను నిర్వహిస్తున్నామన్నారు. అయినా కొంతమంది తమ సేవలకు రాజకీయాలు ఆపాదించి.. వేధిస్తున్నారని వాలంటీర్లు ఆరోపించారు. ఈ క్రమంలో మచిలీపట్నం నియోజకవర్గంలో 1200 మంది మహిళా వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసేశారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.


అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. వాలంటీర్లు అనితరమైన సేవలు అందిస్తున్న వాలంటీర్లను .ఎన్నికల నేపథ్యంలో పెన్షన్ల పంపిణీకి ఈసీ దూరం చేసినందుకు మనస్థాపంతో రాజీనామా చేసినట్లు తెలిపారు. మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్‌కు తమ రాజీనామా పత్రాలను సమర్పించారు. కొంతమంది వాలంటీర్లు గ్రామ సచివాలయాల్లో తమ రాజీనామా పత్రాన్ని సమర్పించారు. కొంతమంది రాజకీయ నేతలు

మిగతా 2లో

# రాజకీయ స్వార్థం కోసం పెన్షనర్ల పొట్టకొట్టారు

మిగతా 2లో

- సొంత మనుషులకు నిధులన్నీ కట్టబెట్టిన జగన్
- ఎన్నికల ముందు ఖజానా ఖాళీచేసి వెళ్లిన జగన్
- టిడిపి నేతలు క్షేత్రస్థాయిలో సమస్యను పరిష్కరించాలి
- బూత్‌లెవల్ కార్యకర్తలతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్



అమరావతి,ఏప్రిల్1 (శ్రీచక్ర)


రాజకీయ స్వార్థం కోసం సీఎం జగన్ పెన్షనర్ల పొట్టకొట్టారని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. అధికారం నుంచి దిగిపోతూ కూడా జగన్ పైశాచికత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు.కూటమి అధికారంలోకి రాగానే రూ.4 వేల పింఛన్ ఇస్తామని పునరుద్ఘాటించారు. తెదేపా నేతలు, బూత్ లెవల్ కార్యకర్తలతో సోమవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ రెండు నెలలు ఎవరికైనా పింఛన్ అందకపోతే.. అది కూడా కలిపి ఇస్తామని హామీ ఇచ్చారు. పేదలకు పింఛన్ ఇప్పించే వరకు తెదేపా నేతలు రాజీ పడొద్దన్నారు. కలెక్టర్లను కలిసి పింఛన్ ఇళ్ల వద్దే అందేలా చూడాలన్నారు. ప్రజాక్షేత్రంలో జగన్‌ను దోషిగా నిలబెట్టాలి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత జగన్ రూ.13 వేల కోట్లు గుత్తేదారులకు దోచిపెట్టారు. 15 రోజుల్లో ఎవరెవరికి ఎంత బిల్లులు ఇచ్చారో ప్రకటించాలి. కూటమి ప్రభుత్వం వచ్చాక వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం. తటస్థంగా పనిచేసే వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. వాలంటీర్లకు నైపుణ్యాభివృద్ధి శిక్షణతో మెరుగైన జీతం వచ్చేలా చేస్తాం‘ అని చంద్రబాబు తెలిపారు. వలంటీర్లవిషయంలో తాము స్పష్టంగా ఉన్నామని.. వారికి ఎలాంటి అన్యాయం జరగదని చంద్రబాబునాయుడు అన్నారు. వలంటీర్లను వైసీపీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు వాడుతున్నారనే కారణంతో కేంద్ర ఎన్నికల సంఘం విధులకు దూరం పెట్టిందని తెలిపారు. పెన్షన్లు పంపిణీ చేయొద్దని తాము ఎవరినీ కోరలేదని.. కేంద్ర ఎన్నికల సంఘం కూడా అలా చేయలేదని అన్నారు

. ఏపీలో మొత్తం 1.35 లక్షల మంది సచివాలయ సిబ్బంది ఉన్నారని.. వారి ద్వారా ఒక్క రోజులో ఇంటింటికీ పెన్షన్ ఇచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వం వారి సేవలను ఎందుకు వినియోగించుకోట్లేదని చంద్రబాబు ప్రశ్నించారు.ప్రభుత్వ పథకాలకు ఇవ్వాల్సిన డబ్బులు.. సొంత కాంట్రాక్టర్లకు జగన్ ఇచ్చారని మండిపడ్డారు. ఖజానా

## కాంగ్రెస్ పాలనతో మోడీ పాలనను పోల్చుకోండి

2లో

- దేశం ఎంతగా పురోగమించిందో గమనించండి
- మోడీ వచ్చాకనే ప్రపంచంలో గుర్తింపు వచ్చింది
- దేశ అభివృద్ధి కోసం బిజెపికి ఓటేయాలి
- ఓటర్లను కోరిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



## జనసేనలో చేరిన మండలి బుద్ధప్రసాద్

### అవనిగడ్డ నుంచే పోటీకి సంసిద్ధం






గుంటూరు,ఏప్రిల్1 (శ్రీచక్ర)

మాజీ ఉపసభాపతి, టీడీపీ సీనియర్ నేత మండలి బుద్ధప్రసాద్ జనసేనలో చేరారు. సోమవారం మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో బుద్ధప్రసాద్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుద్ధప్రసాద్‌కు పవన్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసభాపతి మాట్లాడుతూ.. అవనిగడ్డలో తనను నిలబడాలని పవన్ కోరారని తెలిపారు. చంద్రబాబు కూడా దీనికి మద్దతు ఇచ్చారన్నారు. తనకు టికెట్ ఖాయం అయిందని.. ఈరోజు అధికారికంగా తన పేరు ప్రకటిస్తారని వెల్లడించారు. ఐదేళ్లుగా ఏపీలో జరగని అరాచకం లేదని అన్నారు. వేలకోట్ల దోపిడీ జరిగిందని ఆరోపించారు. తెలుగు భాష అభివృద్ధికు తాము చేసిన కృషిని ఎన్నోసార్లు మెచ్చుకున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరఫున అవనిగడ్డ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని మండలి బుద్ధప్రసాద్ భావించారు. అయితే టీడీపీ – బీజేపీ పొత్తులో భాగంగా అవనిగడ్డ అసెంబ్లీ టికెట్ జనసేనకు కేటాయించడం జరిగింది. దదీంతో మండలి బుద్ధ ప్రసాద్ టీడీపీకి గుడ్‌బై చెప్పేసి జనసేన పార్టీలో చేరారు. ఏపీలో టీడీపీ – బీజేపీలతో పొత్తు కారణంగా జనసేన పార్టీ 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇప్పటికే 19 అసెంబ్లీ స్థానాలకు, 2 ఎంపీ స్థానాలకు అభ్యర్థులతో జాబితా విడుదల చేసింది. ఇక మిగిలింది అవనిగడ్డ, పాలకొండ స్థానాలు మాత్రమే. ఇప్పుడు మండలి రాకతో ఆయన అవనిగడ్డలో పోటీచేసే అవకాశాలు ఉన్నాయి.

# రాజకీయ స్వార్థం కోసం పెన్షనర్ల పొట్టకొట్టారు

(మొదటి పేజీ (తరువాయి)



ఖాళీ చేసి వైసీపీ ప్రభుత్వం పెన్షన్ ఇవ్వలేకపోయిందన్నారు. ఆ నెపాన్ని తమపై, ఎన్నికల సంఘంపై కుట్రపూరితంగా నెడుతోందని ధ్వజమెత్తారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి మద్దతిచ్చే కొంతమంది వలంటీర్లపై తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో వలంటీర్లు తప్పులు చేస్తే కేసులు పెట్టే అవకాశం ఉందని.. వాళ్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగన్ రాజకీయ క్రీడలో వలంటీర్ల జీవితాలను నాశనం చేయాలని చూస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

సూపర్ సిక్స్, ఎన్నికలల్లో అవలంభించాల్సిన వ్యూహాలు ప్రతి వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. వైసీపీ ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన విషయాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. ఒకవేళ పెన్షన్ ఇవ్వకపోతే ఈ నెల నుంచే రూ. 4000 చొప్పున టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తుందని చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని చెప్పారు. పెన్షన్ల వ్యవహారాన్ని వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. పెన్షన్ ప్రతి ఒక్కరికీ అందేలాగా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. వలంటరీ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కేడర్‌కు సూచించారు. 'ప్రజాగళం' సభల స్పందన చూస్తుంటే టీడీపీ, మిత్రపక్షాల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలనే బలమైన భావన, కసి ప్రజల్లో కనిపిస్తోందన్నారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌రెడ్డికి ఆయన ఓటమి తథ్యమైందని గ్రహించారని అన్నారు. అందుకే టీడీపీపై ఫేక్ ప్రచారాలు, కుట్రలకు తెరదీశారని మండిపడ్డారు.

పెన్షన్లపై అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు జగన్ నీచ రాజకీయాలకు నిదర్శనంగా ఉన్నాయని దుయ్యబట్టారు. ప్రతి నెల 1వ తేదీన ఇంటి వద్దనే పెన్షన్ అందించే విషయంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని మండిపడ్డారు. వృద్ధులు, వికలాంగులకు మానవీయ కోణంలో పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు.తన రాజకీయ లబ్ధి కోసం నడి వేసవిలో వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ ఇవ్వకుండా జగన్ వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులతో ఇంటింటికీ పెన్షన్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ విషయంలో వైసీపీ ప్రభుత్వ కుట్రలు, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని టీడీపీ కేడర్‌కు సూచించారు. తన రాజకీయ లబ్ది కోసం బాబాయి వివేకానందారెడ్డిని జగన్ చంపించారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం ఇలాంటి చాలా కుట్రలకు జగన్ తెరలేపారని విమర్శించారు. తజగన్ ప్రభుత్వం గత 15 రోజుల్లో ఎవరెవరికి బిల్లులు ఇచ్చిందో ప్రకటించాలని డిమాండ్ చేశారు. మే 13వ తేదీ తర్వాత ప్రభుత్వ ఖజానాను మాయం చేసి తన కాంట్రాక్టర్లకు కట్టబెట్టేందుకు జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పేదలకు ఇచ్చే డబ్బుల విషయంలో మాత్రం జగన్ నాటకాలు అడుతున్నారన్నారు. ఇంటింటికీ పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం కూడా ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని చంద్రబాబు కోరారు.

# సోదరీ సహకరించు..

## సుమలత ఇంటికి కుమారస్వామి

బెంగళూరు: కర్ణాటకలోని మండ్య నియోజకవర్గ ంలో నాటకీయ పరిణామం చోటు చేసుకుంది. ఎవరూ ఊహించని విధంగా జేడీఎస్ రాష్ట్ర చీఫ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి ప్రస్తుత ఎంపీ సుమలత అంబరీష్‌ను కలిశారు.రానున్న ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేస్తున్న తనకు సహకరించాలని కోరారు.



'సోదరి' సహకారం వచ్చా..

బెంగళూరులోని సుమలత అంబరీష్ నివాసంలో ఆమెతో సమావేశం అనంతరం కుమారస్వామి విలేకరులతో మాట్లాడుతూ ఇది మర్యాదపూ ర్వకంగా జరిగిన సమావేశమని వెల్లడించారు. "అంబరీష్ ఇల్లు నాకు కొత్త కాదు. మేము చాలా సంవత్సరాలు కలిసి నడిచాం. నేను మాండ్య లోక్‌సభ స్థానానికి ఏప్రిల్ 3న నామినేషన్ దాఖలు చేస్తున్నాను. ఇందులో భాగంగా సోదరి (సుమలత) సహకారం కోసం ఇక్కడికి వచ్చాను" అన్నారు. తమ అనుచరులు మద్దతుదారులతో సమావేశమైన తర్వాత ఏప్రిల్ 3న మండ్యలో తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని సుమలత తనతో చెప్పినట్లుగా పేర్కొన్నారు.సమావేశం అనంతరం సుమలత అంబరీష్ కూడా విలేకరులతో మాట్లాడారు. "ఆరోగ్యకరమైన చర్చ జరిగింది. పాత విభేదాలను మనసులో పెట్టుకోవద్దని ఆయన (కుమారస్వామి) కోరారు. భవిష్యత్ కార్యాచరణ గురించి కూడా చర్చించాం" అని ఆమె వివరించారు.మండ్య లోక్‌సభ స్థానం నుంచి స్వతంత్ర ఎంపీగా గెలిచిన సుమలత బీజేపీకి మద్దతిస్తూ వస్తున్నారు. ఆమె మరోసారి ఇక్కడి నుంచి పోటీ చేయాలని భావించారు. అయితే ఈ ఎన్నికల్లో జేడీఎస్‌తో పొత్తు పెట్టుకున్న బీజేపీ ఈ సీటును జేడీఎస్‌కు కేటాయించింది. ఆ పార్టీ రాష్ట్ర చీఫ్ హెచ్‌డీ కుమారస్వామి ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. దీంతో ఆమె బీజేపీకి మద్దతుగా నిలుస్తారా లేక మళ్లీ స్వతంత్రంగా బరిలోకి దిగుతారా అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.కాగా లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమలతకు కేంద్రంలో మంచి పదవి, హోదా కల్పిస్తామని బీజేపీ హైకమాండ్ హామీ ఇచ్చినట్లు సమాచారం. 2019 లోక్‌సభ ఎన్నికలలో మండ్య నుండి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన తరువాత, సుమలత అంబరీష్ బీజేపీకి మద్దతు ఇస్తూ వస్తున్నారు. అయితే ఆమె ఇంకా అధికారికంగా కాషాయ పార్టీలో చేరలేదు.

# పట్టు వదలని పప్పూ యాదవ్.. లాలూకు రిక్వెస్ట్!



పాట్నా: కాంగ్రెస్‌లో తన జన్ అధికార్ పార్టీ (జేఏపీ)ని విలీనం చేసిన మాజీ ఎంపీ రాజేష్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్.. పూర్నియా లోక్‌సభ సీటుపై పట్టు వదిలేలా కనిపించడం లేదు.నియోజకవర్గం నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలని పట్టుదలతో ఉన్న ఆయన వైఖరి బిహార్‌లో మహాకూటమిపై ఒత్తిడి తెస్తోంది.రాష్ట్రీయ జనతాదళ్ ( ఆర్‌జేడీ ) , కాంగ్రెస్, వామపక్షాలతో సహా బిహార్‌లో విపక్షాల కూటమి మహాఘట్‌బంధన్ ఏర్పడింది. ఈ కూటమి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పూర్నియాతో సహా రాష్ట్రంలోని 40 లోక్‌సభ స్థానాల్లో 26 స్థానాలను తమ అతిపెద్ద మిత్రపక్షమైన ఆర్జేడీకి కేటాయిస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది. కాంగ్రెస్ తొమ్మిది స్థానాల్లో, సీపీఐ (ఎంఎల్) 3 స్థానాల్లో, సీపీఐ, సీపీఎం ఒక్కో స్థానంలో పోటీ చేయనున్నాయి.ఏప్రిల్ 2న నామినేషన్ దాఖలు చేసేందుకు సిద్ధమైన పప్పు యాదవ్ తాజాగా ఏప్రిల్ 4న నామినేషన్ దాఖలు చేయనున్నట్టు ప్రకటించారు. పూర్ణియాకు సంబంధించి తన నిర్ణయాన్ని పునరాలోచించి ఆ సీటును కాంగ్రెస్‌కు ఇవ్వాలని ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్‌ను పప్పు యాదవ్ కోరారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'(ట్విటర్)లో పోస్ట్‌లో పేర్కొన్నారు.

# నేను పక్కా లోకల్ మనిషిని

వరంగల్,ఏప్రిల్1 తాను పుట్టింది వరంగల్‌లోనేనని ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడు బాబు మోహన్ వెల్లడించారు. ఈ నగరంతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు.

ఈ నగరానికి ఎప్పుడు వచ్చినా తన అడ్డా మాత్రం కరుణపురంలోనే అని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రజాశాంతి పార్టీ నుంచే తాను ఎంపీగా పోటీ చేస్తానని బాబూ మోహన్ స్పష్టం చేశారు. తాను వేరే పార్టీ నుంచి పోటీ చేస్తానని కొందరు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. చీప్ రాజకీయాలు చేయవద్దంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ ప్రజలు తనను గెలిపించాలని... అందరూ శభాష్ అనేలా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానన్నారు

. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌లాగా తమ పార్టీ అధినేత కేఏ పాల్ అబద్ధాలు చెప్పరనన్నారు. టికెట్ ఇస్తామని చెప్పి బీజేపీ నేతలు మోసం చేశారని.. ఆ పార్టీ నేతల వ్యవహారశైలిపై మండిపడ్డారు. తాను గెలిచిన తర్వాత పేదలందరికీ పింఛన్లు ఇప్పిస్తానని.. అలాగే ఉచిత విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తానని బాబూ మోహన్ ప్రకటించారు.

## జమ్మలమడుగులో మారుతున్న పొలిటికల్ ఈక్వేషన్స్

వైఎస్సార్ జిల్లా: జమ్మలమడుగులో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. జమ్మలమడుగు బీజేపీ అభ్యర్థిగా ఆదినారాయణరెడ్డిని ప్రకటించగా, బీజేపీ ఒప్పుకుంటే జమ్మలమడుగులో పోటీకి సిద్ధమని భూపేష్‌రెడ్డి అంటున్నారు.బీజేపీ నుంచి కడప ఎంపీ అభ్యర్థిగా ఆదినారాయణరెడ్డి పేరును బీజేపీ అధిష్టానం పరిశీలన చేస్తోంది. పార్టీ అధిష్టానంతో ఇప్పటికే ఆదినారాయణ చర్చలు జరిపారు. జమ్మలమడుగు సీటును వదులుకుంటే టీడీపీకి మరో సీటు పెరగనుంది.ఇదీ జరిగింది.. కాగా, కడప పార్లమెంట్ బలిపీఠం ఎక్కించేందుకు టీడీపీ నానా హైరానా పడింది. అభ్యర్థి ఎంపికకు పలు రకాలుగా కసరత్తు చేసింది. క్రమం తప్పకుండా ఐవీఆర్ఎస్ ఫోన్ సర్వేలు నిర్వహిస్తూ



రోజుకొక పేరు తెరపైకి తెచ్చింది. ఎట్టకేలకు జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది.అసెంబ్లీ టికెట్ ఆశించిన భూపేష్‌ను ఏకంగా ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేయడం వెనుక కుయుక్తుల మంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది. అభ్యర్థి ఎవరైనా సరే, ఓటమి ఎదుర్కోవాల్సిన సీటుకు భూపేష్‌ను ఎంపిక చేయడం వెనుక ఆదినారాయణరెడ్డి తెరవెనుక వ్యూహం పన్నినట్లు సమాచారం.

# ప్రధాని మోదీ చేస్తున్నది దేశానికి మంచిది కాదు:

ఢిల్లీ: ఎక్సైజ్ పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీ సోమవారం (ఏప్రిల్ 1) ముగియడంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను రూస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు.కోర్టు కేజ్రీవాల్‌ను ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.'ప్రధానమంత్రి (నరేంద్ర మోదీ) చేస్తున్నది దేశానికి మంచిది కాదు' అని అరవింద్ కేజ్రీవాల్‌ను రూస్ అవెన్యూ కోర్టుకు తీసుకువస్తున్నప్పుడు వెల్లడించారు. కోర్టులో ఆప్ సభ్యులు అతిషి, సౌరభ్ భరద్వాజ్, కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్‌లు హాజరయ్యారు.మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఆ తరువాత రోజు న్యాయమూర్తి బవేజా అతన్ని మార్చి 28 వరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీకి అప్పగించారు. మళ్ళీ కేజ్రీవాల్ ఇంటరాగేషన్‌ను ఏప్రిల్ 1 వరకు నాలుగు రోజుల పాటు పొడిగించాలని కోరుతూ ఈడి చేసిన విజ్ఞప్తిని కోర్టు అనుమతించింది.ఢిల్లీ ముఖ్యమంత్రి అరెస్టుకు వ్యతిరేకంగా.. ఆయనకు సంఘీభావం తెలిపే ర్యాలీలో, ఇండియా కూటమి నాయకులు ఆదివారం రాంలీలా మైదాన్‌లో సమావేశమయ్యారు. ఇందులో బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్, నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఇతర నాయకులు ఉన్నారు.

# వలంటీర్ల సంచలన నిర్ణయం


(మొదటి పేజీ (తరువాయి)

కక్ష సాధింపు చర్యగా... . ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయడం, హైకోర్టుకు వెళ్లడం ద్వారా వాలంటీర్ వ్యవస్థను తీసివేయాలని కుట్రలు చేశారు. వాలంటీర్లపై . నిందలు వేశారు. కోవిడ్ సమయంలో వాలంటీర్లు చేసిన సేవలను మర్చిపోయిన దుర్మార్గులు ... 1వ తేదీన పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్న వృద్ధులు, పేదల ఆశలపై గొడ్డలి వేటు వేశారు. నియోజకవర్గంలో మొత్తం 1200 పైబడి వలంటీర్లు సేవలందిస్తున్నారు. త వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలపై కమిషనర్ బాపిరాజు స్పందించారు. మచిలీపట్నంలో వార్డు వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలను పరిశీలిస్తున్నామన్నారు. నగర పాలక సంస్థలో 823 మంది వలంటీర్ల పోస్టులు ఉండగా.. అందులో 10- 15 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు 430 మంది నుంచి రాజీనామాలు అందాయని తెలిపారు. రాజీనామాలన్నింటినీ పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని బాపిరాజు వెల్లడించారు.

వలంటీర్లతో సామాజిక పింఛన్లు పంపిణీ చేయించొద్దని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల విధుల నుంచి వలంటీర్లను దూరంగా ఉంచాలని మరోసారి స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా తాజాగా ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లను పెన్షన్ పంపిణీ కార్యక్రమం నుంచి దూరం పెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు వెల్లడించారు.

వలంటీర్ల ద్వారా లబ్దిదారులకు ఎటువంటి పథకాలు, పింఛన్, నగదు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఎన్నికల సంఘం సీఈవోకు పంపిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు వలంటీర్లకు ఇచ్చిన ట్యాబ్, మొబైల్‌తో పాటు ఇతర ఉపకరణాలు కలెక్టర్ల వద్ద డిపాజిట్ చేయించాలని ఈసీ ఆదేశించినట్లు మీనా తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాలను, నగదు పంపి ణీ పథకాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా, ప్రత్యేకించి ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా అమలు చేయాలని ఈసీ సూచించినట్లు వెల్లడించారు.

# ఏప్రిల్ నుంచి జరిగే మార్పులివే..



ఏప్రిల్ 1నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అవు తుంది. కొత్తగా ఆర్థిక సంస్థలు అమలు చేయబోయే నిబంధనలు ఈ నెల నుంచే వర్తించనున్నాయి. ఎన్‌పీఎస్ లాగిన్‌తో పాటు క్రెడిట్ కార్డులకు రివార్డులు, బీమా రంగంలో ఈ-ఇన్సూరెన్స్, ఎస్‌బీ ఐ డెబిట్ కార్డ్ ఛార్జీల పెంపు తదితర నిబంధనలు అమల్లోకి రానున్నా యి. ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్న నేపథ్యంలో పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్‌డీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) ఖాతాల లాగిన్ కోసం ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించింది. దీని ప్రకారం ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2-ఫ్యాక్టర్ ఆధార్ అథెంటికేషన్ విధానం అమల్లోకి తెచ్చింది. ఈ విధానంలోని నిబంధనల ప్రకారం ఎన్‌పీఎస్‌లోని సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ (సీఆర్‌ఏ)లో వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు 2024 మార్చి 15న పీఎఫ్ఆర్డీఏ సర్క్యులర్ జారీ చేసిందిఎస్‌బీఐ డెబిట్ కార్డు ఛార్జీలు పెంపుదేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు (ఎస్‌బీఐ) తన ఖాతాదారుల డెబిట్ కార్డు ఛార్జీలు పెంచింది. కొత్త ఛార్జీలు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. క్లాసిక్ డెబిట్ కార్డులు, సిల్వర్, గ్లోబల్, కాంటాక్ట్ లెస్ డెబిట్ కార్డులపై వార్షిక నిర్వహణ ఫీజు రూ.125 నుంచి రూ.200లకు పెంచింది. ప్లాటినం డెబిట్ కార్డు చార్జీ రూ.250 నుంచి రూ.325, ప్లాటినం బిజినెస్ కార్డు ఫీజు రూ.350 నుంచి రూ.425లకు పెంచింది.

# కాంగ్రెస్ పాలనతో మోడీ పాలనను పోల్చుకోండి

హైదరాబాద్,ఏప్రిల్1: గత కాంగ్రెస్ పాలనతో 10 ఏళ్ల మోడీ పాలనను పోల్చుకుని బిజెపికి ఓటేయాలని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఓటర్లను కోరారు. మోడీ వచ్చాక 500 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించారన్నారు. మహిళలకు 33 శాతం కోటా ఇచ్చారని, హైవేలు నిర్మించారని, వ్యవసాయ వృద్ధికి సాయమందించారని, అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారని అన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అనేక అంశాలపై మాట్లాడారు. వారు పేదలకు బ్యాంకు ఖాతాలు ఎందుకు అని హేళన చేశారన్నారు. ప్రస్తుతం పేదలు దాదాపు రూ. 2 లక్షల కోట్లు పొదుపు చేశారు. గతంలో నిరర్ధక ఆస్తులు చాలా ఉండేవి. బిజెపి ప్రభుత్వం వచ్చాక 55 కోట్ల కొత్త బ్యాంకు ఖాతాలు ఇచ్చామన్నారు.కాంగ్రెస్ హయాంలో ద్రవ్యోల్బణం 12శాతానికి పైగా ఉండేదన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అత్యంత వేగంగా పతనం అవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కేసీఆర్ హకరించలేదన్నారు. ప్రారంభోత్సవానికి మాత్రమే కేసీఆర్ వచ్చారని తెలిపారు. ఆ తర్వాత ఎప్పుడూ కేసీఆర్



దానిని పట్టించుకోలేదని విమర్శించారు. తండ్రీ, కొడుకులతోనే తెలంగాణ నాశనమయిందని వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌ను చూసి జాలిపడాలన్నారు. ఓటమి తర్వాత కూడా ఆయన సీఎం అయినట్టు ఫీల్ అవుతున్నారని అన్నారు. పదేళ్లుగా దేశంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపైనే బీజేపీ ప్రచారం ఉంటుందని వెల్లడించారు. సీఎం కావాలనుకున్న కేటీఆర్ ఆశలయ అడియాశలు అయ్యాయన్నారు. అవినీతి ఆరోపణలు లేకుండా మోదీ పాలన సాగిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యిందన్నారు. ప్రజల బ్రతుకులు మారలేదన్నారు. తాత్కాలికంగా ఓట్లు పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేసిందని విమర్శించారు. ప్రపంచానికే సాయం చేసే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. సంక్షేమం కోసం 34 లక్షల రూపాయలు ఖర్చు చేసింది మోదీ ప్రభుత్వమని తెలిపారు. దేశంలో డిజిటల్ విప్లవం తీసుకుని వచ్చామమని.. జీఎస్టీ వ్యాపారస్తులకు వరంగా మారుతోందన్నారు. 1.66 లక్షల కోట్ల రూపాయలు ప్రతి ఏటా జీఎస్టీ ద్వారా దేశానికి ఆదాయం వస్తుందన్నారు. 26,500 కోట్ల డిజిటల్ ట్యాన్లక్షన్స్ దేశవ్యాప్తంగా జరిగాయన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చాయన్నారు. జనధన్ ఖాతాలతో 2 లక్షల కోట్ల రూపాయలు నేడు వారి సేవింగ్స్ అకౌంట్‌లలో జమ చేసుకున్నారన్నారు. పన్ను రాయితీ 7 లక్షల రూపాయలకు పెంచింది మోదీ ప్రభుత్వమని చెప్పారు. హైదరాబాద్ మెట్రోకు 12 వేల కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంతో ప్రమాదాలు తగ్గిపోయాయన్నారు. 20 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్‌లకు విద్యుదీకరణ పూర్తి అయ్యిందన్నారు. రోడ్ నెట్వర్క్‌లో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నామన్నారు. 101 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందజేశామని.. 411 కంపెనీలు దేశంలో సెల్‌ఫోన్ ఉత్పత్తి చేస్తున్నాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## పదవి విరమణ పొందిన కర్నూలు ట్రాఫిక్ ఎస్సై టిఎస్ఎస్ ప్రసాద్ కుమార్ ని సన్మానించిన కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్



కర్నూలు, ఏప్రిల్ 1(శ్రీచక్ర): సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పదవి విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ అన్నారు. ఈ సంధర్భంగా సోమవారం పదవి వీరమణ పొందిన కర్నూలు ట్రాఫిక్ ఎస్సై టి. ఎస్. ఎస్ ప్రసాద్ కుమార్ ని కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడారు. పోలీసుశాఖకు వారు అందించిన సేవలను జిల్లా ఎస్పీ కొనియాడారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలన్నారు. పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చున్నారు. ఈయన స్వస్ధలం కర్నూలు. 1980లో పోలీసుశాఖలో చేరారు. 2020లో ఎస్సైగా పదోన్నతి పొందారు. రైల్వే, డిటిసి, ట్రాఫిక్ పిఎస్ లలో పని చేశారు. పోలీసుశాఖలో 44 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు , ఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాటసాని రాంభూపాల్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకే మన ఓటు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలి



కల్లూరు, ఏప్రిల్ 1(శ్రీచక్ర): పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్ 34 వ వార్డులో ఎన్నికల ప్రచారం పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం అని చెబుతూ ప్రచారంలో ముందుకు ఎమ్మెల్యే కాటసాని సాగుతున్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో 34 వ వార్డు కార్పొరేటర్ మరియు అర్బన్ లోని పలువురు కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మదరసా విద్యార్థులకు బహుమతులు అందించిన ఎస్జె డబ్ల్యూహెచ్ఆర్సి ప్రతినిధులు






మియాపూర్, ఏప్రిల్ 1(శ్రీచక్ర): శేరిలింగంపల్లి నియోజకవర్గం, న్యూ హాఫీజ్ పేటలో సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎండి. బసీరుద్దీన్, ట్రెజరర్ ఎండి.గౌస్ ఉద్దీన్, లింగంపల్లి ప్రతినిధులు ర్యాంకులు సాధించిన మదరస విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మానవ హక్కుల పరిరక్షణలో భాగంగా వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. న్యూ హాఫీజ్ పేటలోని మదరసలో విద్యార్థులు ర్యాంకులు సాధించి, ఉత్తమ ప్రతిభ కనబరిచారని, అలాంటి విద్యార్థులను ప్రోత్సాహిస్తూ తమ సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులను నేషనల్ చైర్మన్ డా కొప్పుల విజయ్ కుమార్, నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా ఛైర్మెన్ డా. జి. హన్మ గౌడ్, తెలంగాణా రాష్ట్ర ఛైర్మెన్ డా. నోముల సంపత్ గౌడ్ లు అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం వీరు చేస్తున్న కృషి చాలా అభినందనీయం అని జాతీయ కమిటీ అభివర్ణించింది. ఈ కార్యక్రమంలో ఎండి. బషీరుద్దీన్, ఎండి. నాసీరుద్దీన్, ఎండి. గౌస్ ఉద్దీన్, ఎండి. ఫిరోజ్, ఎండి. ఫాహీం ఉద్దీన్, సయ్యద్ నావాజ్ అలీ, షేక్. చాంద్ పాషా, జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది మహోత్సవాలు ఘనంగా నిర్వహించండి


**- జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు**

నంద్యాల, ఏప్రిల్ 1 (శ్రీచక్ర): శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా శ్రీశైల మహాపుణ్య క్షేత్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే ఉగాది మహోత్సవాలలో భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు దేవస్థానం, సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఉగాది మహోత్సవాలపై జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో వున్నందున ఎలాంటి చిన్న సంఘటనలకు తావివ్వకుండా శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో కర్ణాటక నుండి వచ్చే కన్నడ భక్తులు వదెబ్బకు గురి కాకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ఎంట్రీ పాయింట్ నుండి శ్రీశైలం చేరే వరకు అవసరమైన అన్ని ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డియంహెచ్ఓను ఆదేశించారు. వెంకటాపురం నుంచి శ్రీశైలం వరకు వచ్చే పాదయాత్ర భక్తులకు అటవీ మార్గంలో గుర్తించిన మార్గమధ్యములో 13 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. అలాగే వృద్ధులు, పిల్లలు, పాదయాత్రలో ఇబ్బందులు పడకుండా సలహాలు, సూచనలు అందించాలని ఆదేశించారు. ఎక్కడ చెత్తా చెదారం వుండకుండా పారిశుద్ధ్య పనులను 24 గంటల పాటు మూడు షిఫ్టులలో పనిచేసేలా చర్యలు తీసుకుకోవాలని డీపిఓను ఆదేశించారు. ప్రధానంగా తాగునీరు, పారిశుద్ధ్యం,పార్కింగ్ ప్రదేశాలు, భక్తుల దర్శన క్యూలైన్లు, లడ్డు ప్రసాద కౌంటర్లు తదితరాలపై దృష్టి సారించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ హటకేశ్వరం వద్ద వున్న దుకాణాలను వెనక్కి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని డిఎఫ్ఓను సూచించారు. భక్తులు క్యూలైన్లలో దూసుకోకుండా మెస్ ఎత్తును పెంచాలని దేవస్థానం ఈవోను ఎస్పీ సూచించారు. అలాగే క్యూలైన్లలో అధిక సంఖ్యలో సేవకులను ఏర్పాటు చేసి భక్తులకు అవసరమైనంత నీరు, మజ్జిగ సరఫరా చేయించాలన్నారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ త్రాగునీటి కోసం దేవస్థాన పరిధిలో ఏర్పాటుచేసిన సింటెక్స్ ట్యాంకులలో భక్తులు స్నానాలు చేయకుండా త్రాగునీటికి వినియోగించేలా సేవకులను ఏర్పాటు చేయాలని దేవస్థానం ఈవోను సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా



నమోదవుతున్న దృష్ట్యా ఉద్యానవనాలు పార్కింగ్ ప్రదేశాల్లో చలువ పందిళ్లు విస్తృతంగా వేయాలన్నారు. భక్తుల రద్దీ కనుగుణంగా మొబైల్ టాయిలెట్లు, షవర్ బాతులు ఏర్పాటు చేయాలని ఈవో ను సూచించారు. భక్తులెవరూ బహిర్భూమికి వెళ్ళకుండా దేవస్థాన పరిపాలన సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. హొటళ్ళలో విక్రయించే తినుబండరాలను శ్యాంపిల్స్ ను సేకరించి తనిఖీ చేయడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారి దుకాణాల లైసెన్సులను రద్దు చేయాలని జెసి సూచించారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉగాది ఉత్సవాల కోసం చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ.పద్మజ, డీఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫ్ఫరుల, డిపిఓ మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు





పెద్దకడబూరు, ఏప్రిల్ 01 (శ్రీచక్ర) :

పెద్దకడబూరు గ్రామంలో టీటీడీ సభ్యులు సీతారామిరెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ మండల నేతలు సహకారంతో సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ సందర్భంగా సోమవారం బండలాగుడు పోటీల అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు ప్రత్యేక ప్రార్థన అనంతరం వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి, విజేయేంద్రరెడ్డి, జాము మూకయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. బండలాగుడు పోటీలలో మొత్తం 13 జతల కాడెద్దులు పాల్గొన్నాయి. ఇందులో అనంతరంకు చెందిన ఓబులపతి ఆచారి కాడెద్దులు 20 నిమిషాల్లో 7,200 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. కర్నూలుకు చెందిన గుడేకల్ దాస్ కాడెద్దులు 6000 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో నిలువగా, నంద్యాలకు చెందిన ఆళ్ల మదన్ మోహన్ రెడ్డి కాడెద్దులు 5, 858 అడుగులు లాగి తృతీయ స్థానంలో నిలిచాయి. విజేతలుగా నిలిచిన కాడెద్దుల యజమానులకు వరుసగా రూ. 30 వేలు, రూ. 20 వేలు, రూ. 15 వేలను రాంపురం రెడ్డి సోదరులు, వైసీపీ మండల నేతల తరుపున వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, వైసీపీ నేతలు నవీన్ రెడ్డి, బ్రహ్మయ్య ఆచారి, ముక్కరన్న, అర్లప్ప చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. బండలాగుడు పోటీలలో పని చేసిన వాలెంటీర్లకు గుమ్మల రాజేష్ టీ షర్ట్స్ విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొగ్గుల జోసఫ్, జె జాన్, ఎం మనోహర్, వైసీపీ నాయకులు ప్రసాద్, ఏసన్న, కుమార్, సుందరరాజు, సుధాకర్, లోకయ్య, వాలెంటీర్లు పాల్గొన్నారు.?

## దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు



పెద్దకడబూరు, ఏప్రిల్ 01 (శ్రీచక్ర) :

పెద్దకడబూరు గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రజల దాహార్తిని తీర్చడానికి జె సతీష్, సాలె నాగరాజు, కురువ గుడిసె రఘు మరి కొంతమంది స్నేహితులు కలిసి సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దకడుబూరుకు వివిధ గ్రామాల నుండి పనులపై వచ్చే వారు వేసవిలో తాగునీటి కోసం ఇబ్బందులు పడకూడనే సదుద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. గత కొన్నేళ్లుగా వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసి నడుపుతున్నామని, చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టిడిపి ని విడిచి 20 కుటుంబాలు కాటసాని ? రామభూపాల్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీ చేరిక



కల్లూరు, ఏప్రిల్ 1(శ్రీచక్ర):పాణ్యం నియోజవర్గంకల్లూరుమండలం బొల్లవరం గ్రామం టీడీపీ పార్టీకి చెందిన ముఖ్యమైన 20 కుటుంబాలు పుసులురు రాముడు, వడ్డే మద్దిలేటి, బోయ రాముడు, సుంకన్నగౌడ్, హరిజన చంద్ర, అంజి, మహేష్ నాయుడు, వీరన్న, పర్ల నాగశేషులు, ప్రభాకర్, నాగరాజు, బి.సి నాయుడు, గొల్ల గోపాల్, గరక మూగన్నతో పాటు 20 కుటుంబాలు టిడిపిని వీడి కాటసాని రామ భూపాల్ రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్ఆర్సీపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చాంద్ బాష, మస్తాన్, నూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# మేం ఏ ఒక్క ముస్లిం కుటుంబానికి అన్యాయం చేయలేదు

- కుల, మత రాజకీయాలు చేసే వారిని నమ్మొద్దు
- ఈడెన్ గార్డెన్స్ లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న
- కర్నూలు టీడీపీ అభ్యర్థి టి.జి భరత్


కర్నూలు, ఏప్రిల్ 1(శ్రీచక్ర): రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును సరిగ్గా వాడుకోకపోతే మరో ఐదేళ్లు నష్టపోతామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. సోమవారం రాత్రి కర్నూలు నగరంలోని కేవీఆర్ గార్డెన్లో ఉన్న సూపర్ ఫంక్షన్ హాల్లో 10, 11 వార్డులకు సంబంధించిన ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. తాము 40 ఏళ్లుగా ప్రజా సేవ చేస్తున్నామని.. ఇంతవరకు ఏ ఒక్క ముస్లిం కుటుంబానికి అన్యాయం చేసింది లేదన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి కూటమికి ఓటు వేస్తే ముస్లింలకు అన్యాయం జరుగుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రమే బీజేపీతో పొత్తు పెట్టుకుని ముందుకు వెళుతున్నామన్నారు. పార్లమెంట్లో సీఏఏ, ఎన్ఆర్సీ బిల్లులకు వైఎస్సార్సీపీ పూర్తి మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. ఒక చేయి ఎత్తి మద్దతు తెలపమంటే.. ఏకంగా రెండు చేతులు ఎత్తి మద్దతు తెలిపిన ఘనత వైఎస్సార్సీపీకి దక్కిందన్నారు. 2014-19 వరకు ఉన్న టీడీపీ, బీజేపీ ప్రభుత్వంలో ఏ ఒక్క ముస్లిం, క్రిస్టియన్ కుటుంబానికి అన్యా యం జరిగిందా..? అని ఆయన ప్రశ్నించారు.

తమ ప్రభుత్వంలోనే రంజాన్ తోఫా, షాదీ ముబారక్, విదేశీ విద్య వంటి మంచి సంక్షేమ పథకాలను ముస్లింల కోసం అందజేసినట్లు గుర్తు చేశారు. మరోసారి ఈ వైసీపీ ప్రభుత్వం వస్తే బానిస బతుకులే ఉంటాయని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇక వైసీపీ అభ్యర్థి నాన్ లోకల్ అని.. ఓడిపోతే ప్యాకప్ చేసుకుని వెళ్లిపోతాడన్నారు. తాను



గెలిస్తే కర్నూలును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని.. ఆరు గ్యారంటీలు అమలుచేసి ప్రజలందరి ఆదాయం పెంచుతానని చెప్పా రు. మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. తాము కష్టపడే వాళ్లమని అందుకే సైకిల్ గుర్తు వచ్చిందని.. గాలి మాటలు చెబుతున్నందుకే వైసీపీకి అల్లా ఫ్యాన్ గుర్తు వచ్చేలా చేశారన్నారు.

## రైతులకు 7 గంటలు విద్యుత్ అందించాలి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 1, (శ్రీచక్ర): రైతులకు రోజుకు 7 గంటలు విద్యుత్ అందించాలని లేకుంటే రైతులు నష్టపోతారని జేసిఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, వైసీపీ నాయకులు యాలం శంకర్ యాదవ్ విద్యుత్ అధికారులను కోరారు. సోమవారం వారు వైసీపీ నాయకులు, రైతులతో కలిసి స్థానిక పవర్ హౌస్ రోడ్డు లోని విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పెన్నా పరీవాహక రైతులకు విద్యుత్ కోత వలన త్రాగు, సాగు నీటి సమస్య ఏర్పడుతుందని, కావున విద్యుత్ అధికారులు సహకరించి, విద్యుత్ సరఫరా సమయాన్ని పెంచి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ అధికారులు రైతుల పక్షాన ఆలోచించాలని తెలిపారు. సోమవారం ఆయన స్థానిక పవర్ హౌస్ రోడ్డు లోని విద్యుత్ డిఈ కార్యాలయంలో డిఈ శ్రీనివాసుల రెడ్డితో ఈ విషయమై మాట్లాడారు. గత ఏడాది వర్షాకాలంలో సరిగ్గా వర్షాలు లేక రైతులు పంటలు వేయలేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఈ సంవత్సరం బోర్ల ద్వారా వ్యవసాయం చేసేందుకు సమాయత్తమైతే విద్యుత్ కోతలు సరికాదన్నారు. ఎన్నికల నియమావళి దృష్ట్యా తాను కలెక్టర్ తో మాట్లాడలేని స్థితి అని, కావున విద్యుత్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 1, (శ్రీచక్ర): ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రొద్దుటూరు త్రీ టౌన్ సి.ఐ వెంకటరమణ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ఆయన ఆధ్వర్యంలో సోమవారం పట్టణం లోని రాజీవ్ సర్కిల్, టి బి రోడ్ విజయకుమార్ సర్కిల్, బొల్లవరం, తిమ్మయ్య కాలనీ, జంగంపేట రహదారుల గుండా సీఆర్పీఎఫ్ కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

## వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే నవరత్నాలు కొనసాగుతాయి.

### ౹- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 1, (శ్రీచక్ర): వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే నవరత్న పథకాలు కొనసాగిస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం సోములవారిపల్లె పంచాయితీ ఈశ్వర్ రెడ్డి నగర్ నందు 1 వ ఎంపీటీసీ మరియు 2 వ ఎంపీటీసీ పరిధిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, వారి సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారానికి విచ్చేయగా, వారికి ఎంపీపీ శేఖర్ యాదవ్, సర్పంచ్ ప్రశాంతి, ఉప సర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి, 1 వ ఎంపీటీసీ గోటూరు బాల గురమ్మ, 2 వ ఎంపీటీసీ పల్లా లక్ష్మి దేవి వైయస్ఆర్సీపీ నాయకులు గోటూరు వెంకటేష్ ఘన స్వాగతం పలికారు. మరొకమారు తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా అవినాష్ రెడ్డిని, సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, సోములవారిపల్లె మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య,మాజీ సర్పంచ్ మోతుకూరి సుబ్బారావు, ఎక్స్ ఎంపీటీసీ సెల్లు సుబ్బయ్య, అడ్వకేట్ సుబ్బయ్య, వైయస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపి నాయకులు ఎవరూ పార్టీ మారలేదు



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 1, (శ్రీచక్ర): ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైసిపి నాయకులు ఎవరూ పార్టీ మారలేదని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక సోములవారిపల్లె పంచాయితీలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ వరదరాజులరెడ్డి ఇటీవల నంగనూరు పల్లెలో ఎస్సీ నాయకులు వైసీపీ నుండి టిడిపి లోచేరినట్లు కండువాలు వేశారని, వారంతా తమ సిద్దం సభలో పాల్గొన్నారని, అదేవిధంగా ఆర్యవైశ్య యువకులు కేవలం టికెట్ వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వస్తే వారిని కూడా పార్టీ లో చేరినట్లు చిత్రీకరించారని, వారు తమని కలిశారని వివరించారు. ఉప్పాగులో టిడిపి లో చేరినట్లు చెప్పిన వారు గతంలో టిడిపి లో పనిచేశారని, చౌటపల్లి లక్ష్మి రెడ్డి, కౌన్సిలర్ మహమూద్ గౌస్, నంగనూరు పల్లె నాగేష్, గోపవరం సుదర్శన్ వీరంతా 2019 లో టిడిపి లో పని చేయలేదని, కామిశెట్టి బాబు కూడా మున్సిపల్ ఎన్నికల సమయంలోనే తమ పార్టీలో చేరారని వివరించారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజలలో లేని కారణంగా ఈ పరిస్థితి అని తెలిపారు. ఇకనైనా ఇటువంటి చర్యలు మానుకోవాలని కోరారు.

# టిడిపి వస్తేనే పేద ప్రజల జీవితాల్లో వెలుగులు

## జొహరాపురంలో టి.జి భరత్ భరోసా యాత్ర

### ఎండాకాలంలో దోమలను బ్రతికించిన ఘనత ఈ నాయకులది.. టి.జి భరత్



కర్నూలు, ఏప్రిల్ 1(శ్రీచక్ర): తమ ప్రభుత్వం వస్తేనే పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ చెప్పారు. సోమవారం రాత్రి నగరంలోని 18వ వార్డులోని జొహరాపురంలో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. వీధుల్లోని ఇంటింటికీ వెళ్లి తెలుగు దేశం పార్టీ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని చెప్పారు. సంక్షేమ పథకాల పేరుతో డబ్బులు ఇచ్చి.. నిత్యవసర సరుకుల ధరలు, పన్నులు, కరెంట్ బిల్లుల రూపంలో ప్రజలపై భారం మోపారని వివరించారు. అందుకే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. తమ ప్రభుత్వంలో ప్రజలకు కష్టాలు రాకుండా చూసుకుంటామన్నారు. కర్నూల్లో అర్హులందరికీ పింఛన్లు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని టి.జి భరత్ హామీ ఇచ్చారు. వార్డుల్లో పరిశుభ్రత లేదని, దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచిన తర్వాత ఈ పరిస్థితిని పూర్తిగా మార్చి ప్రజలకు మంచి పాలన అందిస్తానని పేర్కొన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తెచ్చి చదువుకున్న యువతకు ఇక్కడే ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తా నన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు టిడిపికి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మోహన్, వెంకటయ్య, మాధవస్వామి, తిమ్మోజీ, కార్పొరేటర్ పరమేష్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఎల్లా గౌడ్, తిరుపతయ్య, తిమ్మప్ప, చిట్టెమ్మ, శాంతమ్మ, అనిత, ఆనంద్, బూత్ ఇంఛార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగలం సభ విజయవంతం

# వైసిపి ప్రభుత్వం మీద ప్రజలు వ్యతిరేకత

### - టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 1, (శ్రీచక్ర): ఈనెల 30 శనివారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం సభకు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేశారని వైసిపి ప్రభుత్వం మీద ప్రజలందరూ వ్యతిరేకంగా ఉన్నారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అశేష జనాదరణతో చంద్రబాబు ప్రజా గళం సభ విజయవంతమైనట్లు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. సభ ముగిసిన అనంతరం ప్రజా గళం సభ విజయవంతమైందని చంద్రబాబు తన సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. రెండు గంటల పాటు మండుటెండలో మిట్ట మధ్యాహ్నం చంద్రబాబు ప్రసంగం అద్యంతం ప్రజలు విన్నారన్నారు. విశేష జనాదరణ తో చంద్రబాబు ప్రజా గళం సభ విజయవంతమైన నేపథ్యంలో స్థానిక వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ముల్లులా గుచ్చుకున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. వైసీపీ సిద్ధం సభలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు వస్తే ప్రజాగలం సభకు ఒక ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి ప్రజలు అశేషంగా వచ్చారన్నారు. ప్రజా గళం సభ లో వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లు పై చంద్రబాబు అవినీతి ఆరోపణలు గుప్పించారన్నారు. చంద్రబాబు చేసిన విమర్శలు నిజమని ప్రజలు భావిస్తున్నారని ఆయన తెలిపారు తప్పకుండా రాబోయే ఎన్నికలలో నిన్ను ఓటమిపాలు చేస్తారని దోషం చెప్పారు పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు వైసీపీ నాయకులు అడ్డాక నిలిచారన్నారు వందల కోట్ల ఆస్తులు పెంచుకున్నారు తప్ప ప్రజల సంక్షేమం అభివృద్ధికి పాతర వేశారన్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆయన ఘంటాపదంగా చెప్పుకొచ్చారు. సిద్ధం సభ రోజున టిడిపి వారు ఫ్లెక్సీలు చించారని మాపై వైసీపీ అభ్యర్థి రాచమల్లు ఆరోపణలు చేశారని విమర్శించారు. కానీ పోలీసుల విచారణలో అడ్డుపడ్డ నిందితులు వైసీపీ వారేనని స్పష్టం చేశారు. ఆర్థిక సంవత్సరం ముగింపు కారణంగా మూడవ తేదీ రెండు పెన్షన్ పంపిణీ జరుపుతామన్న అధికారులు ప్రకటిస్తే అది మరిచిన వైసిపి నాయకులు టిడిపి పై బురద జల్లడం దుర్మార్గమైన చర్యగా అభిప్రాయపడ్డారు వాలంటీర్ల ద్వారా

పింఛన్లను పంపిణీ చేయకూడదన్న కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేస్తే అది టిడిపికి అంటగట్టడం సమంజసం కాదన్నారు. తక్షణమే పింఛన్లను అధికారుల ద్వారా పంపిణీ చేయాల్సిన బాధ్యత వారికి ఉందన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ టిడిపి నాయకులు కొర్రపాడు రామచంద్రారెడ్డి ఘంటసాల వెంకటేశ్వర్లు మున్నా జనసేన నాయకులు సుంకర మురళి లు పాల్గొన్నారు.

# పామూరు ముస్లిం మైనారిటీలు ఏకపక్షంగా తెలుగుదేశం పార్టీకి మద్దతు పలుకుతున్నారు

షేక్ మాచర్ల రెహ్మాన్.





పామూరు ఏప్రిల్ 1 శ్రీ చక్ర. పామూరు మండలంలో వైసీపీ నుంచి టిడిపి లోకి చేరికలు నిత్య కృత్యమైంది. గడచిన నెల రోజులుగా అన్ని సామాజిక వర్గాల నుంచి తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నర్సింహారెడ్డికి ఆదరణ పెరిగింది.ముఖ్యంగా పట్టణంలోని ముస్లిం సామాజిక వర్గం నుంచి వరుస చేరికలతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తుంది. సోమవారం జిల్లా మైనారిటీ కార్యదర్శి షేక్ మాచర్ల రెహ్మాన్, మాచర్ల మాబు ఆధ్వర్యంలో సుమారు 36 ముస్లిం కుటుంబాలు డాక్టర్ ముక్కు ఉగ్ర సమక్షంలో టిడిపి తీర్థం స్వీకరించారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఉగ్ర తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ గాడి తప్పిన రాష్ట్ర భవిష్యత్తును సక్రమమైన మార్గంలో పెట్టాలంటే అనుభవజ్ఞుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ఆయన అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కుల మతాలకతీతంగా, పార్టీలకతీతంగా టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన సూచించారు. కనిగిరి నుంచి తనను గెలిపిస్తే జన్మభూమి ఐన కనిగిరి నియోజకవర్గం లోని ఆరు మండలాలను అభివృద్ధి చేసి అభివృద్ధి చేయడం ఒక ఉగ్రకేసాధ్యమని నిరూపించుకుంటానని, తప్పకుండా తనకు అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో భూతద్దంలో చూసి వెతికిన అభివృద్ధి మచ్చుకైన ఖానా రావడం లేదని వారు అన్నారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత విధానాలతో ఆకాశమే హద్దుగా పెరిగిన నిత్యవసరాల ధరలతో విద్యుత్ చార్జీలతో, నాసిరకం మద్యంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని వారన్నారు. ముస్లిం సామాజిక వర్గం నుంచి తెలుగుదేశం వైపుకు ఆకర్షించేలా తెలుగుదేశం ప్రభుత్వం చేయబోయే అభివృద్ధి పనులను ప్రతి ముస్లిం గడపకు వెళ్లి వారికి వివరిస్తూ గ్రౌండ్ లెవెల్లో పూర్తిగా నిమగ్నమైన సయ్యద్ అమీర్ బాబు, షేక్ గౌస్ బాషా, ఆర్ఆర్ రఫీ, పత్తు మస్తాన్ లను, వారికి అండగా నిలిచిన పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, పందిటి హరీష్, షేక్ కాజా రహమతుల్లా, కవులూరి కాజా రహమతుల్లా, ముబీనా మౌలాలి, పులి నాయిబాలను డాక్టర్ ఉగ్ర అభినందించారు.

# ఎన్నికల విధులపై పీఓ లకు ఏపీవోలకు సమగ్ర శిక్షణ...



ఒంగోలు ఏప్రిల్ 01(శ్రీ చక్ర)
ఎన్నికల విధులపై పిఓలకు, ఏపీవోలకు సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఎన్నికలకు సంబంధిత అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీఈవో ముఖేష్ కుమార్ మీనా సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .పిఓలు ఏపీఓల విధులు పోస్టల్ బ్యాలెట్ ,హోమ్ ఓటింగ్ నిర్వహణలు తీసుకోవలసిన జాగ్రత్తలు అనుసరించాల్సిన విధానాలపై ,అన్ని జిల్లాల యంత్రాంగం చేపట్టిన చర్యలపై సీఈఓ ఆరా తీశారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్వో లకు, ఏవోలకు ,ఏఆర్ఓలకు శిక్షణ కార్యక్రమం ఇప్పటికే జిల్లా స్థాయిలో నిర్వహించామన్నారు .వీరు క్షేత్రస్థాయిలో పోస్టల్ బ్యాలెట్స్ ,హోం ఓటింగ్ టీమ్లకు శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. అదేవిధంగా పిఓలకు, ఏపీఓలకు విధుల నిర్వహణపై ఈనెల 5, 7 వ తేదీలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు వివరించారు. ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది అందరికీ తగిన అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ, డిఆర్ఓ ఆర్ శ్రీలత ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జనసేన టిడిపి బిజెపి పొత్తు విజయం సాధిస్తుంది

### -పెరమణ గ్రామం నుండి 20 మంది జనసేనలో చేరిక

### -జనసేన అధ్యక్షులు రాకేష్ యాదవ్




సంగం ఏప్రిల్ 1. (శ్రీ చక్ర.)
సంగం మండలం పెరమన గ్రామం నుండి జనసేన పార్టీలో 20 మంది చేరినట్లు సంఘం మండల జనసేన అధ్యక్షుడు రాకేష్ యాదవ్ తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గం ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ ఆదేశాల మేరకు పెరమణ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఉమ్మడి పొత్తులో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ సూపర్ సిక్స్ పథకాలను తెలియపరుస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయమని తెలియజేస్తున్న సంగం మండల జనసేన అధ్యక్షులు రాకేష్ యాదవ్. ఆయన మాట్లాడుతూ
2024 ఎన్నికల్లో జనసేన టిడిపి బిజెపి పొత్తు విజయం సాధిస్తుందని, పిఠాపురం నియోజకవర్గంలో కూడా పవన్ కళ్యాణ్ లక్ష్మి మెజారిటీ వస్తుందని,పవన్ కళ్యాణ్ సీఎం అయ్యేవరకు కష్టపడి పని చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెరమణ గ్రామ జన సైనికులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలలో దివ్యాంగుల ప్రత్యేక అవసరాల ,మరియు సదుపాయాల కొరకు సక్షం యాప్

ఒంగోలు ఏప్రిల్ 01( శ్రీ చక్ర)
రాబోవు సార్వత్రిక ఎన్నికలు 2024 సందర్భంగా, భారత ఎన్నికల కమిషన్ వారు ఎందుకలా సందర్భంగా దివ్యాంగులైన ఓటర్లకు ఓటింగ్ రోజున ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా వారు ప్రత్యేక అవసరాల అభ్యర్థనను మరింత సులభతరం చేసేందుకు, సక్షంయాప్ ను, ఏర్పాటు చేసినారు. ఆ యాప్ నందు దివ్యాంగ ఓటర్లు పోలింగ్ రోజున వీల్ చైర్ అభ్యర్థన, పోలింగ్ బూత్ వివరాలు, దివ్యాంగుల క్రింద మార్కింగ్ చేసుకొనుట పోలింగ్ బూత్ మార్పునకు, మరియు పొరపాట్ల సవరణకు, అభ్యర్థనలు ఫిర్యాదులు మరియు ఇటువంటి ఎన్నో సౌకర్యాలు కల్పించబడును ఈ యాప్ ను ప్లే స్టోర్ మరియు ఐ స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని, ఇంతే కాకుండా దివ్యాంగ ఓటర్లు సంబంధిత బూత్ స్థాయి, అధికారి వారి దగ్గర, మార్కింగ్ మరియు ఇతర అభ్యర్థనలు చేసుకో వచ్చునని విభిన్న ప్రతిభావంతులు ,హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ,సంచాలకులు జి.అర్చన ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## పందిటి సేవలు ప్రశంసనీయం



గుత్తి వెంకటరాజా. పామూరు ఏప్రిల్ 1 శ్రీ చక్ర.పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానం కు ఎదురుగా ఉన్న రోడ్డు మరమ్మతులకు గురి కావడంతో పాదచారులకు, వాహనదారులకు అసౌకర్యంగా ఉండడంతో ఈ విషయాన్ని ఆర్యవైశ్య ప్రముఖులు టిడిపి యువ నాయకులు పందిటి హరీష్ కు అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ గుత్తి వెంకటరాజా సమాచారం ఇవ్వగా హరీష్ తన సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులను ప్రారంభించారు. సమస్య తెలుపగానే స్పందించి రోడ్డు మరమ్మత్తులను ప్రారంభించిన హరీష్ ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

### ప్రచార రధాన్ని ప్రారంభించిన ఇంచార్జ్ :తాటిపర్తి



యర్రగొండపాలెం ఏప్రిల్ 1(శ్రీచక్ర ):యర్రగొండపాలెంలో వైసీపీ నూతన ప్రచార రథాన్ని ప్రారంభించిన యర్రగొండపాలెం నియోజకవర్గ
వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మరియు ఐదు మండలల ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు అభిమానులు హాజరుయ్యారు.

# కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



యర్రగొండపాలెం ఏప్రిల్ 1(శ్రీచక్ర ):భవన నిర్మాణ కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో భవనిర్మాణ కార్మికుల సంఘం ఎర్రగొండపాలెం శాఖ సమావేశం నిర్వహించారు. సంక్షేమ బోర్డును పునః రుద్దరించారని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆవుల యోగయ్య, అన్వర్ భాష, పిచ్చిరెడ్డి, నరసింహారెడ్డి, శివారెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ్ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి



యర్రగొండపాలెం ఏప్రిల్ 1(శ్రీచక్ర ):ఎర్రగొండపాలెంలోని వినుకొండ రోడ్డులో వైష్ణవి ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఉదయం నియోజకవర్గ స్థాయి జరిగే యాదవ్ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మూడమంచు బాలగురవయ్య మల్లేష్ యాదవ్ తదితరులు కోరారు. సోమవారం ఎర్రగొండపాలెంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి బాస్కర్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.

# అక్రమం మద్యం కలిగి ఉండడం నేరం

### - ఎం సైదు బాబు.



పామూరు ఏప్రిల్ 1 శ్రీ చక్ర. చట్ట వ్యతిరేకంగా అక్రమ మద్యం కలిగి ఉండడం నేరమని, చట్టాన్ని అతిక్రమిస్తే జైలు పాలవుతారని పామూరు సబ్ ఇన్స్పెక్టర్ ఎం సైదుబాబు అన్నారు.సోమవారం బొట్లగూడూరు చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా 46 బాటిల్లు అక్రమ మద్యం కలిగిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పామూరు తాసిల్దార్, వీఆర్వో సరస్వతి, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఈదా సుధాకర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన శ్యావల మౌలాలి



పామూరు ఏప్రిల్ 1శ్రీ చక్ర.కాంగ్రెస్ పార్టీ తరపున ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా నియమితులైన ఇదా సుధాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పామూరు ,సిఎస్పురం మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ మౌలాలి, షేక్ హాజరత్.శుభాకాంక్షలు తెలిపిన వారిలో షేక్ సుభాని భాష, షేక్ హాలోజీ మస్తాన్, సయ్యద్ పాచ్చ హుస్సేన్, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికలాంగులు వితంతువులు"అవ్వ తాతల పింఛన్లతో ఆటలొద్దు"

యర్రగొండపాలెం ఏప్రిల్ 1(శ్రీచక్ర ):ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం:ఏపీలో త్వరలో జరగబోవు ఎన్నికల నిబంధనలో భాగంగా ఎన్నికల సంఘం తాత్కాలికంగా మాత్రమే వాలంటీర్స్ ను పింఛన్ల పంపిణీకి దూరం పెట్టి గ్రామ వార్డు సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయమంటే రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల పంపిణీ విషయంలో పేద ప్రజల జీవితాలతో "దాగుడుమూతలు" ఆడటం అన్యాయమని ఏపీసీసీ సభ్యులు ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరు "ఆడలేక మద్దెల ఓడు" అన్న చందంగా పింఛన్ల పంపిణీనీ ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని దుష్ప్రచారం,రాద్ధాంతం చేయడాన్ని రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారన్నారు.గతంలో నగరపాలక సంస్థ మున్సిపాలిటీ పంచాయతీ సిబ్బంది ద్వారా అనేక సంవత్సరాల పాటు పట్టణాలలో గ్రామాలలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఇప్పుడు వాలంటీర్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం జరిపిస్తున్నదని కేవలం ఎన్నికలు పూర్తయ్యే వరకు పాత పద్ధతిలో త్వరితగతిన పింఛన్లు అందించేలా ఏపీ చీఫ్ సెక్రటరీ దృష్టి సారించాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన అన్ని వర్గాల పేద ప్రజలందరికీ అందిస్తున్న పింఛన్ల పంపిణీ పై ఎన్నికల సంఘం ఆదేశాలను "బూచిగా" చూపి ఉద్దేశపూర్వకంగా రాజకీయ వ్యూహంలో భాగంగా సకాలంలో అర్హులకు పింఛన్లు అందకుండా ఆలస్యం చేసే "కుట్రను" రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు.భారతదేశంలో ఎన్నికలు జరిగే సందర్భంలో ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వ కార్యక్రమాలు,ప్రారంభోత్సవాలు జరపరాదని ప్రభుత్వ ఉద్యోగస్తులు ఉన్నతాధికారులు భాగస్వాములు కాకూడదని ఎన్నికల నిబంధనలు చెబుతున్నాయి అందులో భాగంగా పింఛన్ల పంపిణీ వాలంటీర్స్ ద్వారా తాత్కాలికంగా వద్దని ఎన్నికల సంఘం ఆదేశిస్తే దానిని రాజకీయం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు.ఏపీ లోని గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా సకాలంలో ఇంటి వద్దకే వెళ్లి అవ్వ తాతలకు,వికలాంగులకు,వితంతువులకు పింఛన్లు అందించే బాధ్యతను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు తీసుకునేలా ఏపీ చీఫ్ సెక్రటరీ కి ఎన్నికల సంఘం ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ యంత్రాంగం ద్వారా పింఛన్లు పంపిణీ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలపై నింద మోపేందుకు పడరాని పాట్లు పడుతున్నారని రాష్ట్రంలోని పింఛన్ దారులు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం "బటన్ నొక్కి" ఇస్తున్న సంక్షేమ పథకాలు,పింఛన్లు అన్నీ కూడా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి కట్టే ఆస్తిపన్ను,వివిధ పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతోనే అన్న విషయాన్ని అధికార పార్టీ నాయకులు గుర్తించాలని అన్నారు.రాష్ట్రంలో "రెక్కాడితే కానీ డొక్కాడని" పేద మధ్యతరగతి కుటుంబాలకు వికలాంగులకు,వితంతువులకు పింఛన్లే ఆధారమని అవ్వ



తాతలు షుగరు బీపీ దీర్ఘకాలిక జబ్బులతో వ్యాధులతో బాధపడుతూ మందుల కొనుగోళ్ల కోసం నెల మొదటి వారం కోసం ఎదురుచూస్తుంటారన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం "రాజకీయ ప్రయోజనం కోసం కాకుండా మానవతా దృక్పథంతో" ఆలోచించి ప్రభుత్వ సిబ్బందిచే వెంటనే పింఛన్లు అందించాలని డిమాండ్ చేశారు.

# నవోదయ ఫలితాలలో శ్రీ భాస్కర విద్యానికేతన్ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం...

- ప్రతిభ చాటిన నలుగురు విద్యార్థులు
-ఆనందోత్సవములో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు









చింతూరు,ఏప్రిల్ 1 (శ్రీచక్ర):జవహర్ నవోదయ విద్యాలయం 2024-25 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ఆరవ తరగతి ప్రవేశ ఫలితాల్లో చింతూరులోని శ్రీ భాస్కర విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.పాఠశాల విద్యార్థులు నీలాపు ప్రణయ్ కార్తీక్ రెడ్డి,చిరసాని కారిక్ వేదాన్ష్,రవ్వ రిత్విక్,మడకం కార్తికేయ లు నవోదయలో సీటు సంపాదించారు.ఎన్నడూ లేని విధంగా శ్రీ భాస్కర విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు నవోదయ ఫలితాలల్లో విజయ దుందుభి మోగించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులను స్థానికులు అభినందించారు.ఉపాధ్యాయులు మహమ్మద్ అలీపాషా,ఎం.అరుణకుమారి,చిరసాని వేణుగోపాలరావు లు వారి వారి సబ్జెక్టులలో విద్యార్థులకు మెలకువలు నేర్పించారు.అలాగే సబ్జెక్టులను సులభమైన పద్ధతిలో విద్యార్థులకు బోధించి నవోదయ పరీక్షలో విద్యార్థులు విజయం సాధించేలా కృషి చేశారు.చింతూరు చరిత్రలోనే నవోదయ పరీక్షలో ఒకే పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపిక అవ్వడం ఇదే ప్రథమం.నవోదయ పరీక్షలో విద్యార్థులు విజయకేతనం ఎగిరేల విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను స్థానికులు అభినందించారు.తమ పిల్లలు నవోదయ పరీక్షలలో విజయం సాధించేలా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞత తెలిపారు.తమ పిల్లలకు నవోదయలో సీటు లభించడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసారు.

# భారత్ చైనా అరుణాచల్‌పై మళ్లీ కవ్వింపులు..




బీజింగ్: డ్రాగన్ కంట్రీ చైనా మరోసారి భారత్‌తో కవ్వింపు చర్యలకు దిగింది. ఎన్నికల వేళ భారత సరిహద్దు రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్ విషయంలో మరో దుందుడుకు చర్యకు దిగింది.తాజాగా అరుణాచల్‌లో కొన్ని ప్రాంతాలకు అధికారికంగా పేర్లు పెట్టింది.కాగా, చైనా వాస్తవాధీన రేఖ వెంబడి సరిహద్దు వివాదం కొనసాగుతున్న వేళ చైనా మరోసారి కవ్వింపు చర్యలకు దిగింది. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్ తమదేనని ఇటీవలే చైనా వితండవాదం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో చైనా మరో అడుగు వేసి మరోసారి అక్కడి ప్రాంతాలకు అధికారికంగా పేర్లు పెట్టింది. ఈ మేరకు చైనా పౌర వ్యవహారాల శాఖ ఇటీవల ఈ కొత్త పేర్లను విడుదల చేశారు.అరుణాచల్‌లోని మొత్తం 30 ప్రాంతాలకు చైనా తాజాగా కొత్త పేర్లను పెట్టినట్లు తెలుస్తోంది. వీటిల్లో 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, నాలుగు నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గం, కొంత భూభాగం ఉన్నాయని సమాచారం. ఈ నేపథ్యంలో చైనా చర్యలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తోసిపుచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ స్పందిస్తూ.. ఈరోజు నేను మీ ఇంటి పేరు మర్చినట్లయితే అది నాది అవుతుందా?. అరుణాచల్ భారత్‌లో ఒక రాష్ట్రం. అరుణాచల్ ఎల్లప్పుడూ భారత్ భూభాగమే. పేర్లు మార్చడం వల్ల ప్రభావం ఏమీ ఉండదు. వాస్తవాధీన రేఖ వద్ద మా సైనం మోహరించి ఉంది అని కామెంట్స్ చేశారు. ఇదిలా ఉండగా.. భారత భూభాగంలోని ప్రదేశాల పేర్లను మార్చేందుకు చైనా ప్రయత్నించడం ఇదే మొదటిసారి కాదు. చైనా 2017లో అరుణాచల్ ప్రదేశ్‌లోని ఆరు ప్రదేశాలకు, 2021లో 15 స్థలాలకు, 2023లో 11 ప్రాంతాలకు కొత్త పేర్లను చైనా ప్రకటించింది.

# పెన్షన్లు నిలిచిపోవడానికి కారణం వైసీపీ ప్రభుత్వ చేతకానితనం

-పాశిం సునీల్ కుమార్



గూడూరు, ఏప్రిల్ 01(శ్రీ చక్ర):ప్రభుత్వం అప్పుల్లో కూరుకుపోయి, నిధుల కోరతతోనే పెన్షన్ అందించలేక తెలుగుదేశం పార్టీ పై అసత్యపు ప్రచారాలు చేస్తుందని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరిగిన విలేఖరుల సమావేశంలో మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదలకు అందించాల్సిన పెన్షన్ ను టీడీపి నిలిపివేసిందని అసత్యపు ప్రచారాలు చేస్తుంది. పెన్షన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు 13 వేల కోట్లు సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టింది ప్రభుత్వం.రాష్ట్రంలో 1 లక్ష 35 వేల మంది సచివాలయ సిబ్బంది,గ్రామ కార్యదర్శులు,ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.ఏప్రిల్ 1వ తారీఖు నుంచి ఇంటి వద్దకే ఫించన్లు అందించే విదంగా ఎందుకు ఆదేశాలు జారి చేయలేదు ప్రభుత్వ స్వార్ధ రాజకీయాల వలనే వాలంటీర్లు నష్టపోతున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకి 4000 వేల రుపాయుల పెన్షన్ అందిస్తామన్నారు.1 తారికున పెన్షన్ లకు ఇవ్వాల్సిన డబ్బును బటన్ నొక్కి వారి అనుకూల కాంట్రాక్టర్లకు దోచిపెట్టారు.ఇది కప్పి పుచ్చుకోడానికి ఎన్నికల కమిషన్ పైన, నిమ్మగడ్డ రమేష్ కుమార్ పైన, తెలుగుదేశం పార్టీ పైన దుష్ప్రచారం చేస్తుంది

ఈ ప్రభుత్వం. గూడూరు నియోజకవర్గంలో దాదాపుగా 40 వేల 244 పెన్షన్లు కు గాను 10 కోట్ల 62 లక్షల 65 వేల రూపాయులు అందించాలి.ప్రభుత్వం నుండి ఇప్పటికి ట్రెజరీ లో అమౌంట్ జమకాలేదు అవేవి చేయకుండానే ప్రభుత్వం కావాలనే టీడీపీ పైన అసత్యపు ప్రచారాలు చేస్తుంది. ఇకనైనా అవి మానుకుని ముందు పేదలకు పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా అయిన అందిచేలా చర్యలు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర రెడ్డి , పట్టణ అద్యక్షులు పులిమి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, కార్యదర్శి దువ్వూరు రవీంద్ర రెడ్డి, వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అద్యక్షులు ఏసుపాక పెంచలయ్య, టి ఎన్ ఎస్ ఎఫ్ సభ్యులు అసనాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి

-మేరిగ మురళి ధర్ ను గెలిపించాలి -మేరిగ తనయుడు రేవంత్ చక్రవర్తి



గూడూరు, మార్చి 01( శ్రీ చక్ర):రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్ ను గెలిపించాలని ఇంటింటికి ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళి తనయుడు రేవంత్ చక్రవర్తి ఓటర్లను కోరారు. సోమవారం గూడూరు పట్టణంలోని 9 వార్డులో వైసీపీ పట్టణ అధ్యక్షులు బోమిడి శ్రీనివాసులు,స్థానిక నాయుకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఆయనకు మహిళలు మంగళ హారతుల తో ఘన స్వాగతం పలుకుతూ మా ఓటు వైసిపి కే అంటూ బరోసా ఇస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. తలపండిన నేతలా ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. తండ్రికి తగ్గ తనయుడుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి యువ నాయకుడుగా పేరు తెచ్చుకుంటున్నారు. ఇప్పటివరకు జరిగిన ప్రచారంలో రోజురోజుకు ఓటర్లతో మమేకమవుతూ ముందుకు సాగుతున్నారు. తన తండ్రి మెరిగ మురళీధర్ ను గెలిపించాలని కోరుతున్నారు. ఓటర్ల నుంచి కూడా సానుకూల స్పందన వస్తుంది. వైకాపా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల్లో పాల్గొంటామని ఓటర్లు స్పష్టం చేస్తున్నారు.ఈ ప్రచారంలో తిరుపతి జిల్లా వైసిపి నాయుకులు తొమ్మిదవ వార్డ్ ఇంచార్జ్ ఉప్పల పెంచల గౌడ్, బట్టా గోపి యాదవ్,శ్రీనివాసులు,అన్నం మురళి,గూడూరు ఎంపిపి గురవయ్య,సునీల్ రెడ్డి,అశోక్,,రాఘవ రెడ్డి,శశి, తడిరలు పాల్గొన్నారు

# ఈ రాష్ట్రాల్లో మరింత పెరగనున్న ఉష్ణోగ్రతలు

ఢిల్లీ: ఇప్పటికే భానుడి భగభగలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఏప్రిల్ - జూన్ మధ్య కాలంలో భారతదేశంలో తీవ్రమైన ఉష్ణోగ్రత ఉంటుందని పలువురు నిపుణులు చెబుతున్నారు.భారత వాతావరణ విభాగం (%×వీణ%) డైరెక్టర్ జనరల్ 'మృత్యుంజయ్ మహపాత్ర' ప్రకారం.. ఏప్రిల్-జూన్ కాలంలో దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అన్నారు. మధ్య, పశ్చిమ ద్వీపకల్ప భారతదేశంలో అధిక వేడి ఉంటుంది.పశ్చిమ హిమాలయ ప్రాంతం, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర ఒడిశాలోని కొన్ని ప్రాంతాలలో తక్కువ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని మృత్యుంజయ్ మహపాత్ర చెప్పారు. అయితే మైదానాల్లోని చాలా ప్రాంతాలలో ఎక్కువ వేడిగాలులు వచ్చే అవకాశం ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో 10 నుంచి 20 రోజులపాటు వేడిగాలులు నమోదయ్యే అవకాశం ఉందని, ఆ సమయంలో వేడి మరింత ఎక్కువ ఉండే అవకాశం ఉందని అన్నారు.రాష్ట్రాల వారీగా గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో వేడిగాలుల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని మోహపాత్ర తెలిపారు.

# డయాలసిస్ పేషెంట్స్ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న 108 డ్రైవర్

- అర కిలోమీటర్ నడిపిస్తున్న డయాలసిస్ పేషెంట్ నీ 108 సిబ్బందులు
- మేము నడవలేము నా ప్రాణాలు కాపాడండి

శ్రీ చక్ర ప్రతినిధి: చిట్టమూరు ఏప్రిల్ 01




తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం లో ఒక వ్యక్తి డయాలసిస్ తో గత కాలం నుండి బాధపడుతున్నాడు అయితే ప్రభుత్వ ఆసుపత్రి కి ప్రతి రెండు రోజులకు ఒకసారి హాజరు అయ్యి తగిన చికిత్స పొందుతున్నాడు అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం 108 వాహనాన్ని పేషెంట్ ఇంటికి వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి తరలించే క్రమంలో మధ్యలో 108 సిబ్బందులు అన్ని విధాల పేషెంట్ ను ప్రేమగా చూసుకుంటూ క్షేమంగా హాస్పటల్ కి చేర్చడం వాళ్ళ బాధ్యత. ఒకపక్క వైయస్ జగన్మోహన్ రెడ్డి పేషంట్ల మీద ప్రత్యేక నిగ పెట్టి సురక్షితమైన ఆరోగ్యాన్ని అందించాలి అన్న ఆలోచనలు ప్రతి ఒక్క ఆసుపత్రిలో శుభ్రత పరిశుభ్రతతో ప్రాణాంతక గల రోగాల బారిన పడిన పేషంట్లతో ప్రేమ అనురాగంతో దగ్గర తీసుకుని చికిత్స చేయాలని సర్కర్ ఇచ్చిన మాటని కూడా ఉల్లంఘిస్తున్న 108 సిబ్బందులు. పేషెంట్లు మాటలు లెక్కచేయకుండా108 ను వాళ్లకు నచ్చినట్టు ఉంటూ పేషంట్స్ ఇంటి వరకు రాకుండానే అర కిలోమీటర్ దాకా ఆ డయాలిసిస్ పేషెంట్ ను రమ్మంటున్నారు.ఆ పేషెంట్ 108 వాలని ఇంటికి రమ్మని అడిగితే బ్రేకులు లేవు గేరు బాగాలేదు సిమెంట్ రోడ్ బాగోలేదు అని సాకులు చెబుతూ ఆయనను చాలా ఇబ్బందికి గురి చేస్తున్నారు ఆయన బాధ తట్టుకోలేని పక్షంలో మానసికంగా ఇబ్బంది గురి ఆ108 పక్కన వారు అడిగతే మేము రాము మా ఇష్టం ఎవరికి అయినా చెప్పుకో అని చిరాకు పడుతూ విర్రా వీగుతు మాట్లాడుతున్నారు అని సమాచారం ఇలా మాట్లాడిన వారి పై ఉన్నతాధికారులు స్పందించి వారి పైన కఠిన చర్యలు తీసుకొని పేషెంట్స్ ప్రాణాల కాపాడాలి అని కోరుకుంటున్నారు

# వేసవికాలం నేపథ్యంలో చలివేంద్రం ఏర్పాటు




కోట ఏప్రిల్ 1( శ్రీ చక్ర) : కోట మండలంలోని చెందోడు, గూడలి పంచాయతీ పరిధిలో విద్యానగర్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద పంచాయతీ సెక్రెటరీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం పంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక ఎంపీడీవో శంకరయ్య ఆదేశాలు మేరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా వేసవి కాలంలో ప్రయాణికులు దాహార్తిని తీర్చుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో చెందోడు సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ హరి,తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

పోలీసు కవాతులో ఒకటో, టూ టౌన్ సిఐ లు



గూడూరు, మార్చి 01( శ్రీ చక్ర):రాజ్యాంగబద్ధంగా లభించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా శాంతియుత వాతావరణం లో వినియోగించుకోవాలని గూడు రెండో పట్టణ సీఐ రవి కిరణ్ సూచించారు.2024 జనరల్ ఎలక్షన్స్ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు ఒకటో పట్టణం, రెండో పట్టణం సీఐ లు పాపారావు,రవి కిరణ్ లు, సిబ్బంది, 100 మంది బి ఎస్ ఎఫ్ సిబ్బందితో కలిసి గూడూరు ఒకటో పట్టణం పరిధిలోని కటకరాజ వీధి, సివిసి పార్క్ రోడ్, రాజా వీధి, కుమ్మరి వీధి, మార్కెట్ సెంటర్, ఐ సి ఎస్ రోడ్, సొసైటీ కాలని అదే విధంగా గూడూరు రెండో పట్టణ పరిధిలోని అడవి కాలని, చవటపాలెం, బేల్దారి కాలని, దిగువ వీరారెడ్డిపల్లి, ఎగువ వీరారెడ్డి పల్లి, కోర్ట్ సెంటర్ లలో కవాతు ,రూట్ మార్చ్ చేశారు.ఈ సందర్భంగా ఓటర్లందరికి స్వేచ్ఛగా ఓటు వినియోగించుకొనుటకు, శాంతి భద్రతలు పట్ల నమ్మకం, భరోసా కల్పిస్తూ అవగాహన కల్పించారు.

# 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాం పోమ్మంటేఎలా?

## నివాసం ఉంటున్న షెడ్ పునర్నిర్మాణం జగకుండా పోలీసులు అంక్షలు.

## అంబికాపల్లి అగ్రహారంలో బాదిత కుటుంబం ఆవేదన.

రామచంద్రపురం,ఏప్రిల్1 (శ్రీచక్ర)

సమారుగా 50 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న ఒక కుటుంబానికి చెందిన షెడ్ శిదిలావస్దకు చేరుకొగా పునర్నిర్మాణం కోసం పూనుకోగా ఆకుటుంబానికి చేదు అనుభనుభవం ఎదురైంది. దీంతో ఆకుటుంబసభ్యులకు అక్కడ ఒక వ్యక్తి పిర్యాదుతో పోలీసులు అంక్షలు విధించడంతో ఆకుటుంబపరిస్థితి అయోమయంలో పడింది.బాదితులు ,స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.





రామచంద్రపురం మండలం యనమదల గ్రామ పంచాయితీ అంబికపల్లి అగ్రహారంకు చెందిన దువ్వ అబ్బులు ,ఇక్కడ కాలనీలో సుమారు 50సంవత్సరాలుగా తన కుటుంబ సభ్యులతో కూలిపని చేసుకుంటూ తానున్న స్థలములో షెడ్లు వేసుకొని జీవిస్తున్నారు.అయితే ఇటీవల ఆషెడ్డు శిదిలావస్దకు చేరుకున్న కారణంగా తొలగించి అదేస్థానంలో షేడ్డు వేసుకునేందుకు ప్రయత్నం చేయడంతో ఇక్కడ స్థలానికి సంబంధంలేని బండారు శంకర్,బర్ల కృష్ణా అర్జునరావు ప్రమేయంతో వడ్లమూరి సత్యనారాయణ కుమారుడు గోవిందు పోలీసులకు పిర్యాదు చేయడంతో రామచంద్రపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విషయం బాదితులకు తెలిపి ఆస్దలంలో ఎటువంటి పనులు చేపట్టరాదని అంక్షలు విదిందినట్లు బాదితురాలు దువ్వ సితమ్మ తెలియజేసారు.దీంతో కనీసం అక్కడ వంటసైతం చేయరాదని పోలీసులు హెచ్చరించారని ఆమే కుటుంబ సభ్యులతో ఆవేదన వ్యక్తంచేశారు.కాగా తాము పంచాయతీకి పన్ను సైతం కడుతున్నామని ఆస్థలాకి సంబంధంలేని వ్యక్తులు తమపై దౌర్జన్యం చేయించడం ఎంతవరకూ సమంజసంమని



ఆవేదన వ్యక్తంచేశారు. తమకు ఆస్థం తప్ప వెరె ఆదారంలేదని ,కనీసం ఇక్కడ కుటుంబ సభ్యుల అవసరాలకు మరుగు కోసం విధిలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నామని ఈవిషయంలో సంబదిత అదికారులు దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని బాదిత కుటుంబ సభ్యుల ఈసందర్భంగా కోరారు.ఈవిషయంలో కాలనీ ఎర్పడిన నాటినుండి స్థానిక నివాసి ఓదూరు చందర్రావు,సైతం బాదితులకు అండగా నిలబడి వాస్తవాలు తెలియజేసారు.కాగా ఈకార్యక్రమంలో దువ్వ అబ్బులు ,సీతమ్మ, వెంకటేశ్వర్లు, దుర్గ ,తేజపద్మాకర్ , అలబాని దుర్గాజ్యోతి, తదితరులుపాల్గొని తమ అవేదన వెల్లడించారు.

# బాదితులకు న్యాయం జరిగేవరకూ పార్టీ తరపున అండగా ఉంటా!

**– భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి బర్ల.**

**– పేదవాని స్థలంపై కబ్జా రాబందుల కన్ను**

**– సొంత అన్ననే కాదని పేదవాని తరపున పోరాటం చేస్తున్న వైనం.**



రామచంద్రపురం ,ఏప్రిల్1(శ్రీచక్ర)అంబికా పల్లి అగ్రహారంలో ఓ పేదవాని స్థలం కబ్జాదారుని పాలు చేసేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. దీనికి సంబంధించిన వివరాలు తనకు ఆలస్యంగా తెలిసిందని ఈవిషయంలో బాదితులకు అండగా తమ భారత చైతన్య యువజనపార్టీ అండగా ఉంటాదని ఆపార్టీ రామచంద్రపురం అభ్యర్థి బర్ల శ్రీ నివాస్ యాదవ్ అన్నారు .ఈమేరకు ఆయన సోమవారం పార్టీ కార్యక్రమంలో విలేకరులతో మాట్లాడారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రపురం గ్రామీణ మండలం అంబికా పల్లి అగ్రహారంలో ప్రధాన రహదారికి చేర్చి 1978 లో పిల్లి అప్పారావు హయంలో 62 మందికి ప్రభుత్వం ఇండ్ల స్థలాలను ఇచ్చింది. ఈ స్థలాల్లో దువ్వ అబ్బుల పేరున ఒక స్థలం ఉంది. ఇది ఇలా ఉండగా ప్రక్క స్థలం గల వ్యక్తులు అబ్బులు రెండు సెంట్లు పై కన్నేశారు.ఆపై కబ్జా చేసే దురుద్దేశంతో అబ్బులు స్థలం వడ్లమూరి సత్యనారాయణ కుమారుడు వడ్లమూరి గోవిందుది అని చెప్పి బర్ల అర్జునరావు, బండారు శంకర్ లు కలిసి తమదైన శైలిలో పోలీస్ కేసు పెట్టించి నకిలీ పత్రాలతో అబ్బులు వారసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. అబ్బులు కుటుంబం గత 50 సంవత్సరాలు గా ఆ స్థలంలో రేకు షెడ్ వేసుకుని నివసిస్తున్నారు.కాగా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి మీరు ఈ స్థలంలో మసలరాదని,వంటలు వండడానికి వీల్లేదని భయపెట్టడంతో దిక్కుతొచని స్థితిలో బాధితురాలు చెరుకు రైతు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బర్ల శ్రీనివాస్ యాదవ్ ను ఆశ్రయించారు. వెనువెంటనే శ్రీనివాస్ యాదవ్ బాధితుల ఇంటికి వెళ్ళి గ్రామ పెద్ద ఓదూరి చంద్ర రావు ను వివరణ అడగగా ఆయన దువ్వ అబ్బులు కుటుంబం సుమారు 50 సంవత్సరాల నుంచి ఇక్కడ జీవిస్తున్నారని వారంతా మద్దతు తెలుపుతూ సంతకాలు పెట్టారని తెలిపారు. సమావేశం ద్వారా శ్రీనివాస్ యాదవ్ తెలియజేస్తూ బాధిత కుటుంబానికి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితురాలు సీతమ్మ తమకు న్యాయం చేయాలని మీడియా సోదరులను కోరారు.

# ఎంపీ బోస్ ఆద్వర్యంలో వైఎస్సార్సీపీలోనికి చేరికలు !

## వైఎస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్న టిడీపి బిసీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలాశంకర్.

రామచంద్రపురం,ఏప్రిల్1(శ్రీచక్ర)కాజులూరు మండలం తనుకువాడలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అద్వర్యం లో పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా భోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనలో బీసీలకు తగిన ప్రాదాన్యతనిస్తున్నారని అన్నారు. సోమవారం మండలంలోని తణుకువాడలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర బిసీసెల్ ప్రధాన కార్యదర్శి, క్లష్టర్ ఇన్చార్జ్ రాయుడు లీలాశంకర్ తన అనుచరులతో కలసి వైఎస్సార్సీపీలోనికి చేరారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుబాస్చంద్రబోస్,రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్, పార్టీనియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నూతలపాటి శ్రీనివాసరాజు, ఎమ్మెల్సీ తోట త్రీమూర్తులుతనయుడు తోట ప్రుధ్వీరాజు తదితరులు పార్టీలోనికి చేరిన వారికి కండువాలు వేసిస్వాగతంపలికారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుబాస్చంద్రబోస్ మాట్లాడుతూ బిసీలనుతెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకోసం వాడుకున్నారేతప్ప ఎటువంటి ప్రయోజనాలు చేకూర్చలేదన్నారు. సీఎం జగనన్న బిసీలకు 40శాతం సీట్లు కేటాయించారనిదేశ రాజకీయ చరిత్రలో బిసీలకు ఇంతటి ప్రాదాన్యత కల్పించటం ఇదే ప్రప్రధమ మన్నారు.ఎ అనంతరం రాయుడు లీలాశంకర్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ సీట్లు ఎంపికలో అభ్యర్థి ఆర్థిక పరిస్థితులు ప్రమానికం కాని సమాజిక సమీకరణలకు ప్రాధాన్యత లేదన్నారు. ఇతర ప్రాంతాల నుంచి డబ్బు మూటలతో రాజకీయం చెయ్యటానికి వచ్చిన వ్యక్తి రాజకీయాన్ని వ్యాపారంగా బావిస్తారేకాని కార్యకర్తలు, ప్రజలను ఎందుకు పట్టించుకుంటారన్నారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేసి రానున్న ఎన్నికలలో స్థానిక వైఎస్సార్సీపీ అభ్యర్థి పిల్లి



సూర్యప్రకాశ విజయానికి, జగనన్నను మరో సారి సీఎంను చేసేందుకు కృతనిచ్చయంతో పని చేస్తానన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు పితాని సుబ్రహ్మణ్యం,

రేమళ్ళ చిట్టియ్యదిరా, స్థానిక మాజీ సర్పంచ్లు డివిరమణ వాసంశెట్టి శ్రీనివాస్, పితాని ఆదినారాయణ, జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, వైఎస్ ఎంపీపీ పెదిరెడ్డి వెంకటరమణ, కర్రి బస్వీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3 నుండి పెన్షన్ల పంపిణీ

**– ఎంపిడివో రాజేశ్వరిరావు**



కిర్లంపూడి,ఏప్రిల్ 1( శ్రీ చక్ర ) : పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఏప్రిల్ 3వ తేది నుండి ఆయా గ్రామ సచివాలయాల్లోలబ్దిదారులకు, సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణీ చేయించాలని కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం ఎం.పీ.డీ.ఓ బడే రాజేశ్వర్ రావు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.గ్రామ వాలంటీర్స్ వద్ద నుండి మొబైల్ ఫోన్స్,బయోమెట్రిక్ స్కానర్స్, డివైస్ పరికరాలు పంచాయతీ కార్యదర్శులు స్వాధీనం చేసుకుని ఎం.పీ.డీ.ఓ కార్యాలయానికి అందించాలని సూచించారు .గ్రామపంచాయతీల్లోని ముఖ్య కూడళ్లలో చలివేంద్రాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసారు.మంచినీటి వనరులను క్లోరినేషన్ చేయించాలని, పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి కె.సత్యప్రసాద్,పంచాయతీ కార్యదర్శులు సంక్షేమ విద్యా సహాయకులు పాల్గొన్నారు.

# మీ ఇంటికి మీకోసం కార్యక్రమంల వరుపుల సత్యప్రభ రాజా




ప్రత్తిపాడు, ఏప్రియల్ 1 ( శ్రీ చక్ర ) : ప్రత్తిపాడు మండలం, శరభవరం గ్రామంలో నియోజకవర్గ టీడీపి, జనసేన, బిజెపి అసెంబ్లీ అభ్యర్థిని వరుపుల సత్య ప్రభ రాజా మీకోసం– మీఇంటింకి– మీ సత్య ప్రభ రాజా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో భాగంగా సత్య ప్రభ రాజా కి టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.సత్య ప్రభ రాజా ఇంటింటికి తిరుగుతూ కర పత్రాలు పంచుతూ కష్టాలు అడిగి తెలుసు కున్నారు.ఆమె పార్టీ మ్యాని ఫెస్టో లోని అంశాలు ఇంటింటికి ప్రచారం చేసారు.సత్య ప్రభ రాజా కి మహిళలుహారతులిచ్చిఘనస్వాగతం పలికారు.అండగా మేము ఉన్నాము అంటూ ముందుకు వచ్చి సత్య ప్రభ రాజా ని ప్రతీ ఇంటింకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, అమరాది వెంకట్రావు, బిజెపి నాయకులు ఉమ్మిడి వెంకట్రావు, కొమ్ముల కన్నబాబు, పల్లా గోపి, దాకారపు కృష్ణ, బొల్లు కొండబాబు, కొప్పన రాజుబాబు,జనసేన నాయకులు రామకుర్తి కామేష్, దాసం శేషారావు, పెంటకోట మోహన్, పంది దొరబాబు, అమరాది దొరబాబు, జంకల పకీర్, తూము కొండబాబు, కురందాసు అప్పలరాజు, పంచాది వీరబాబు, శెట్టి వెంకన్న కుండ్ల అప్పారావు, దలే నవీన్ పెద్ద సంఖ్య లో టీడీపీ, జనసేన, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# ఉమ్మడి సుభాష్ కు కాజులూరు లో బ్రహ్మారంధం పట్టిన ప్రజలు!

**అడుగడుగునా నీరాజనాలు హారతులతో స్వాగతం.**



రామచంద్రపురం,ఏప్రిల్(శ్రీచక్ర)మండలకేంద్రమైన కాజులూరు ,గొల్లపాలెం గ్రామంలో సోమవారం ఉమ్మడి వాసంశెట్టి సుభాస్ కి ఆయాగ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు దీంతో ఇక్కడ ప్రచారంలో అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ మహిళలు హరతులిచ్చి ఘనంగా స్వగతం పలికారు.దీంతో ఆయాగ్రామాల్లో ప్రచారం హోరెత్తింది.ఈసందర్భంగా అభ్యర్థి సుభాష్ గొల్లపాలెం, కాజులూరు గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి తనని వచ్చేఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా సుభాష్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. వైసీపీ అరాకపాలనలోజనసేన, టీడీపీ నాయకులపై కోసులు పెట్టి వేధించారని ఆయన గుర్తుచేశారు.

రానున్న ఎన్నికల్లో వైసీపీని గద్దిదించేందుకు మీరంతా కృషిచేయాలని ఆయన స్పష్టం చేశారు.ప్రధానంగా నియోజకవర్గంలో కులాల కలయిక అనేది జరగాలని సుభాష్ అన్నారు.కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బిజెపి శ్రేణులు బారీఎత్తంన తరలివచ్చి ఆయన వెంట పాల్గొన్నారు.

Printed and Published and Owned by Dr.K. HARINATH REDDY on behalf of Abhyudaya Publications, Cell : 098483 34101,
Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool-518001, Kurnool Dist, Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool-518001, Kurnool Dist., Andhra Pradesh, RNI No. APTEL/2012/46940, Editor : Gudur Gopal, e-mail: sreechakratelugu@gmail.com.